


# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం, 22 డిసెంబర్ 2023 8 పేజీలు


## యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి..జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి





2 లో

## యువత తమ నైపుణ్యాలకు పదును పెడుతూ ఆసక్తి గల రంగాల్లో ఉన్నతంగా ఎదగాలి.జిల్లా పరిషత్ ఛైర్మెన్ రాథోడ్ జనార్దన్





**ఆదిలాబాద్ 21 సూర్య మేజర్ న్యూస్,**

యువత తమ నైపుణ్యాలకు పదును పెడుతూ ఆసక్తి గల రంగాల్లో ఉన్నతంగా ఎదగాలని.జిల్లా పరిషత్ ఛైర్మెన్ రాథోడ్ జనార్దన్ అన్నారు.గురువారం జడ్పి సమావేశ మందిరంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో కళాకారుల, యువత ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జానపద గీతాలకు అనుగుణంగా పలువురు కళాకారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. స్వామీ వివేకానంద చూపిన మార్గంలో యువత నడుస్తూ ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మెహతో సూచించారు. నైపుణ్యాలను తీర్చిదిద్దుకుంటూ ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, జెడ్పిటిసి రాజు, న్యాయ నిర్ణేతలు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

**ఆదిలాబాద్ డిసెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్**

,ఎన్నికల సమయంలో మహిళలకు ఉచిత ప్రయాణం కలిపిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మహాలక్ష్మి పథకం అట్టి పథకాన్ని డిసెంబర్ తొమ్మిది న సోనియాగాంధీ,జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో అమల్లోకి తెచ్చారు. కానీ అట్టి ఉచిత ప్రయాణంలో చాలా అనర్ధాలు, నష్టాలు జరుగుతున్నాయని, అందుకని హేతుబద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ,గురువారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు,పలు సూచనలతో కూడిన వినతి పత్రాన్ని,ఇచ్చోడ మండల తాసిల్దార్ కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బస్సులో మహిళ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని సూచించారు.అదేవిధంగా నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తుల కు ఉచిత ప్రయాణాన్ని వర్తింప చేయకూడదని అన్నారు. ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికుల పై పడుతుంది తద్వారా ఆటో కార్మికులకు తీవ్ర నష్టానికి గురవుతున్నార. ఈ నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికుడికి నెలకు రూ. మూడు వేల చొప్పున ఆర్థిక సహకారం అందించాలని, డిమాండ్ చేశారు.ఇచ్చిన తగు సూచనలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమజ్ పార్టీ మండల కార్యదర్శి గసికంటి లక్ష్మణ్, కోశాధికారి ప్రవీణ్, కిరణ్ ,బొప్పారపు రాకేష్,తదితరులు పాల్గొన్నారు.



# యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

## జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి





**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్:** యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎఫ్.సి.ఎ. ఫంక్షన్హాల్లో జిల్లా క్రీడల, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలలో జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్తో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన యువ కళాకారులకు జానపద నృత్యం (సమూహం/ గ్రూప్), జానపద నృత్యం (వ్యక్తిగత/సోలో), జానపద పాట (సమూహం/గ్రూప్), జానపద పాట (వ్యక్తిగతం/సోలో), లైఫ్ స్కిల్స్ కాంపోనెంట్ (కథా రచన, పోస్టర్ మేకింగ్, ప్రకటన (డిక్లమేషన్), ఫొటోగ్రఫీ) లలో పోటీలు నిర్వహించడం జరిగిందని, విజేతగా నిలిచి ప్రథమ స్థానం పొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ యువజనులు కళారంగంలో రాణించి ప్రజలను చైతన్యపరుస్తూ జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో ఉంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపడుతున్న అనేక కార్యక్రమాలు, పథకాలను గ్రామీణ స్థాయి నుండి అర్హత గల వారు



వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని సాధించేలా తోటి యువజనులను ప్రోత్సహించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకువచ్చేలా కళారంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల, యువజన సర్వీసుల శాఖ అధికారి బి.శ్రీకాంత్రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, సంబంధిత శాఖల అధికారులు, యువజన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం

### -కాలి బుడిదైన ఇంటి సామగ్రి
### -కట్టుబట్టలతో బయటపడిన కుటుంబం
### -ఏడు లక్షల వరకు వాటిల్లిన ఆస్తి నష్టం

**ఆదిలాబాద్ డిసెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్ :** గుడిహత్నూర్ మండలంలోని డోంగ్రగావ్ గ్రామంలో గురువారం విద్యుత్ ఘాతంతో ఇల్లు కాలి బుడిదైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, దోమకొండ సుధాకర్ అనే వ్యక్తి,ఇంట్లో ఉన్న ఫ్రిజ్ లోంచి అనుకోకుండా మంటలు చెలరేగగా ఒక్కసారిగా ఇంట్లో మంటలు పెద్దెత్తున ఎగసిపడ్డాయి, భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఇంట్లో నుంచి పరుగులు తీశారు. దీంతో ఒక్కసారిగా ఇరుగుపొరుగున వాళ్లు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ,ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.ఇంట్లో ఉన్న సామాగ్రి బట్టలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి.దాదాపు రూ.7 లక్షల ఆస్తి నష్టం జర్గినట్లు ఘటనాస్థలికి చేరుకున్న అధికారులు అంచనా వేశారు.కాగా ఈ ఘటనతో సుధాకర్ కుటుంబం కట్టు బట్టలతో వీధిన పడింది.అధికారులు తమని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# నేడు అధికారికంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

**ఆదిలాబాద్ డిసెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 2023 సంవత్సరానికి సంబంధించి క్రిస్మస్ వేడుకలు బోథ్ నియోజకవర్గం, ఇచ్చోడ మండల కేంద్రంలోని రాయల్,ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉదయం 11:30 గంటలకు అధికారంగా నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి,రమేష్ రాథోడ్ గురువారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.అదేవిధంగా ఆదిలాబాద్ నియోజకవర్గంలో సంబంధించి తేది శనివారం సమయం 6:00 గంటలకు,ఎస్ టి యు భవన్ లో నిర్వహిస్తున్నట్లు, సూచించారు ఆదిలాబాద్,బోథ్ నియోజకవర్గ క్రైస్తవ సమాజం,పాస్టర్స,కమ్యూనిటీ పెద్దలు వేడుకలకు హాజరుకావాలని కోరారు.

# రాష్ట్ర రెడ్డి, ఐక్య వేదిక సంఘంలో ఆదిలాబాద్ వాసికి చోటు.

**ఆదిలాబాద్ డిసెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్,** ఇటీవల సిద్దిపేట జిల్లాలో జరిగిన రెడ్డి ఐక్య వేదిక కోర్ కమిటీ,సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఏనుగు సంతోష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సమక్షంలో రాష్ట్ర రెడ్డి,ఐక్యవేదిక సంఘంలో ఆదిలాబాద్ జిల్లా వాసి క్యాతం శివ ప్రసాద్ రెడ్డిని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,నియమించారు. ఈ సందర్భంగా క్యాతం శివ ప్రసాద్ రెడ్డి,మాట్లాడుతూ రెడ్డి సంఘ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర సంఘంలో చోటు కలిపించిన పెద్దలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# కార్మికుల హక్కుల కోసం సమ్మెలు, పోరాటాలు చేసిన చరిత్ర ఐఎన్టీయూసీ కి ఉంది

## - జెట్టి శంకర్ రావు

**శ్రీరాంపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి కార్మికుల హక్కుల కోసం సమ్మెలు, పోరాటాలు చేసిన చరిత్ర ఐఎన్టియుసికి ఉందని యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అన్నారు. గురువారం ఆర్కే 7 గేట్ మీటింగ్లో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి కార్మిక క్షేత్రంలో గుర్తింపు సంఘ ఎన్నికల సందర్భంగా ఇతర కార్మిక సంఘాలు ఐ ఎన్ టి యు సి ని విమర్శించడం విడ్డూరంగా ఉందని,గడిచిన పదేళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదని,17 సంవత్సరాలుగా గుర్తింపు హోదా కూడా సింగరేణిలో లేదని గుర్తు చేశారు. అలాగే ఐఎన్టీయూసిని గెలిపిస్తే ప్రభుత్వ అనుకూల విధానాలను కొనసాగిస్తుందని వారు విషప్రచారం



చేస్తున్నారని, దాన్ని కార్మికులు నమ్మద్దని పేర్కొన్నారు.ఈ సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చర్యలు తీసుకుంటామని, సింగరేణిలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణను అడ్డుకుంటామని, ప్రధానంగా ఐఎన్టీయూసీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి కార్మికుల ముందు నిలబడతామని, మేనిఫెస్టోను కాపీ కొట్టిన ఇతర సంఘాలు వారి హామీలను నెరవేర్చగలవా కార్మికులు ఒకసారి ఆలోచించి గుర్తింపు సంఘ ఎన్నికల్లో ఐఎన్టీయూసి గడియారం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కలవేన శ్యామ్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు గరిగే స్వామి, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, జాతీయ సమితి సభ్యులు భీమ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ్ రవి, ఉపాధ్యక్షులు నర్సింగ్, కేంద్ర కార్యదర్శులు మోతె రాఘవరెడ్డి, లాగల శ్రీనివాస్, కాలువ శ్రీనివాస్, పేరం రమేష్, ఏరియా కార్యదర్శులు చంద్రమోహన్, ప్రేమ్ కుమార్, అన్ రెడ్డి సమ్మిరెడ్డి, ట్రేడ్స్ మెన్స్ ఇంచార్జ్ విజయపాల్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి,, నాయకులు శ్రీకాంత్, రమేష్, వెంకటేష్, , వెంకటేశ్వర్లు, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కదిలి గ్రామంలోని ఆలయం,అడవిని సందర్శించిన శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు

**భైంసా,21 డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్** భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పులేనగర్ పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా కదిలి గ్రామంలోని పాపహరేశ్వర ఆలయాన్ని సందర్శించారు.ఆలయ అర్చకులు విద్యార్థులకు ఆలయ విశిష్టతను వివరించారు.అనంతరం ఆలయ సమీపంలో గల అడవిని సందర్శించి అడవిలోని వివిధ వృక్షాలను పరిశీలించారు.తరువాత గ్రామంలో రైతులు ఏర్పాటు చేసుకున్న సోలార్ సిస్టంను పరిశీలించి రైతుల ద్వారా సోలార్ సిస్టం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులు వారి బోధనలో భాగంగా అడవుల ప్రాముఖ్యత మరియు సౌర విద్యుత్తు ఉపయోగాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి క్షేత్ర పర్యటనలు ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్త పంచాయతీ భవన నిర్మాణ పనులకు నిధులు విడుదల కాక అయోమయంలో సర్పంచులు

**-అక్కడక్కడా నత్త నడకలో, సాగుతున్న నిర్మాణ పనులు.**

**నేరడిగొండ డిసెంబర్ 21 మేజర్ న్యూస్,**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన గ్రామ పంచాయతీలకు,నూతన భవనాలు ఏర్పాటు,చేసుకోవాలని నిధులు విడుదల చేసింది.చేసిన నిధుల రాక గ్రామ సర్పంచ్లు అయోమయంలో పడుతున్నారు.నేరడిగొండ మండలంలోని వివిధ గ్రామాలకు గాను,16 నూతన పంచాయతీ భవనాలు మంజూరు అయ్యాయి,ఐటిడిఏ, ద్వారా ఎనిమిది,నూతన భవనాలు మంజూరు కాగా,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎనిమిది,మంజూరు



అయ్యాయి.కానీ కొన్ని చోట్ల నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నా,మరికొన్ని చోట్ల నిర్మాణ దశలోనే ఉన్నాయి. అప్పటి బిఆరెస్ ప్రభుత్వం ఒక్కొక్క భవన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు,నిధులను మంజూరు చేసింది.అయితే భవన నిర్మణాలు కోనసాగుతున్నప్పటికి,ఇప్పటి వరకు డబ్బులు విడుదల




కాకపోవడంతో,సర్పంచ్ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని చోట్ల భవనాలు,నిర్మాణ దశలోనే ఆగిపోయాయి. కొన్నిచోట్ల నిర్మాణ పనులు ప్రారంభమే కాలేదు.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది, ఎప్పుడు ఏ జీవో విడుదల అవుతుందోనని సర్పంచులు కంగారు పడుతున్నారు.నిధులు విడుదల కాకపోయిన,అప్పో సప్పో చేసి అక్కడక్కడా పనులు చేస్తున్నపటికి,డబ్బులు ఎప్పుడు వస్తయోనని ఎదురు చుడాల్సి వస్తుంది.మండలంలోని సావరగాం,గ్రామ సర్పంచ్ కళ్యాణి మహేందర్ జాదవ్,ధైర్యం చేసి పలుచోట్ల అప్పు తీసుకొచ్చి భవన నిర్మాణ పనులు చేపట్టారు,ప్రస్తుతం పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది.చేసిన అప్పులు ముట్టాలంటే,అధికారులు,ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి మంజూరైన, పంచాయతీ భవనాలకు,నిధులు వెంటనే విడుదల చేయాలని పలు గ్రామాల, సర్పంచులు కోరుతున్నారు.

## మహాగాం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సిపిఆర్ శిక్షణ

**భైంసా,21 డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహాగాం గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల వారి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పాఠశాల




విద్యార్థులకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా గురుకృపా కళాశాల అధ్యాపకులు గణేష్ పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ చేసే విధానాన్ని వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గుండెపోటు మరణాలను సిపిఆర్ ద్వారా తగ్గించవచ్చు అని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొండ శంకర్ మాట్లాడుతూ పెరిగిపోతున్న గుండె మరణాలను సిపిఆర్ ద్వారా రక్షించవచ్చునని అన్నారు.అంతేకాకుండా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గురుకృపా కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ముజ్గె రవి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో గురుకృపా ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనసాగుతున్న వికాసిత్ భారత్ సంపర్క అభియాన్ కార్యక్రమాలు

**భైంసా,21 డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని బిజ్జూర్,ఎగ్గం గ్రామలలో వికాసిత్ భారత్ సంపర్క అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు(భైంసా మండల ఇంచార్జ్ )తాలోడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.అంతేకాకుండా ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భైంసా మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండారి అశోక్,సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు దత్తు పటేల్,మహేందర్,కార్యకర్తలు రమేష్ పటేల్,గంగా కిషన్,దిగంబర్,నారాయణ,నాగన్న గంగాధర్, రాము, శశిధర్, సాయన్న, గ్రామ ప్రజలు, యువకులు ,రైతులు,



మహిళలు, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం-ఈవో పోతన్న యాదవ్

**ముధోల్,21 డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ మండల కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న వెంచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలవాసులు అధికారులను కోరారు.ఈ విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి,ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఈవో పోతన్న యాదవ్ స్పందిస్తూ అక్రమ వెంచర్లకు ఇంతకుముందే నోటీసులు పంపామని అన్నారు.అంతేకాకుండా త్వరలోనే వాటిపైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అక్రమ కొనుగోళ్లు, తుకాలలో మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ డిసెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్,**



అక్రమ కొనుగోళ్లు, తుకాలలో మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్ లో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ పత్తి కొనుగోళ్లు, రైతులను మోసం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, తూనికలు కొలతల శాఖల అధికారులతో జిల్లా, మండల స్థాయిలలో కమిటీలను ఏర్పాటుచేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మహాతో, మార్కెటింగ్ శాఖల అధికారులు శ్రీనివాస్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి

**ముధోల్,21 డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి ముధోల్ మండల ఇన్చార్జి తాటివార్ రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన ముధోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.విశ్వకర్మ పథకం 15 రకాల కులవృత్తుల వారికి వర్తిస్తుందని అన్నారు.రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు.ఈ పథకం కింద లబ్ధిదారులకు 15 రోజులపాటు శిక్షణ అందించి, 20వేల రూపాయల పనిముట్లు ప్రభుత్వం ద్వారా పొందుతారని అన్నారు.ఈ నెల 30వ తేదీలోపు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.



సూర్య



## పైరవీల కోసం పనిచేసే సంఘాలను కాకుండా కార్మికుల కోసం పనిచేసే ఉదయించే సూర్యుడిని గెలిపించండి

**మందమర్రి టౌన్, 21 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పైరవీల కోసం పనిచేసే సంఘాలను కాకుండా కార్మికుల కోసం పనిచేసే కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఉదయించే



సూర్యుడు గుర్తును కార్మికులు గెలిపించాలని యూనియన్ నాయకులు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కేకే ఓసిపి పై మధ్యాహ్నం ఏరియాలోని కాసిపేట 1గనిపై ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో అవినీతి లేకుండా నీతిగా, న్యాయంగా పనులు చేయించాలనే ఆశయంతో పని చేస్తున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని కార్మికులను కోరారు. ప్రభుత్వ అనుకూల సంఘాలను గెలిపించుకోవడం వల్ల ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూ, పోరాడలేరనన్నారు. గతంలో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి కలిసే పోటీ చేసి, గెలిచిన అనంతరం ఆ రెండు సంఘాలు కార్మికుల సమస్యలు పట్టించుకోని సంగతి గుర్తుంచుకోవాలన్నారు. సొంత ఇంటి కలపై ఏనాడు అసెంబ్లీలో స్పందించిన వారు నేడు కార్మిక క్షేత్రంలో పట్టించుకోని నాయకులు మాట్లాడుతున్నారంటే అది కేవలం సిఐటియు గత కొన్ని సంవత్సరాలుగా సొంతింటి పథకం, అలవెన్సులపై ఐటి మాఫీపై కార్మిక క్షేత్రంలో పోరాడుతూ, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ఇస్తున్న వినతి పత్రాలు, కార్మికులకు కలిగిస్తున్న అవగాహన, చైతన్యం మూలంగానే అని తెలిపారు. కార్మికుల ఓట్లతో యాజమాన్యంతో కొట్లాడుతామని ఏరియాలో గెలిచిన ప్రాతినిధ్య సంఘం సైతం యాజమాన్యానికి అనుకూలంగా మారి, తమ పైరవీలతో పబ్బం గడుపుకుంటూ, వారి విధులు వారు చేయకుండా, పైపైనే గాలికి తిరుగుతూ, ఉచిత మస్టర్లు పొందే సంస్కృతి పోవాలన్నారు. పైరవీలు లేకుండా, న్యాయంగా కార్మికులకు క్వార్టర్ల కేటాయింపులు జరగడం లేదని, చివరికి పదోన్నతులలో అవకతవకలు జరుగుతున్నా గెలిచిన సంఘాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. నాయకులుగా గెలిచిన తర్వాత కార్మికుల పనులు చేయకుండా, పైరవీలతో తమ పనులు చేసుకునే వారిని కార్మికులు వారి ఓటుతో ఓడించాలని పిలుపు నిచ్చారు. డిసెంబర్ 27న సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఓటు వేసే ముందు కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు తమ తండ్రి పైరవీ కారులతో ఎంత ఇబ్బంది పడ్డారో, క్వార్టర్ కావాలంటే నాయకుల చుట్టూ తిరిగి, ఎంతలా విసిగిపోయారో, వర్షాకాలంలో క్వార్టర్ మరమ్మతులు కాక ఎంత ఇబ్బంది పడ్డారో ఆలోచించుకొని, ఓటు వేయాలని సూచించారు. ఇలాంటి కార్మికుల సమస్యలపై నిజాయితీగా యాజమాన్యంతో పోరాడుతున్న సిఐటియు సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. టిబిజికెఎస్ అగ్ర నాయకులు ఆ యూనియన్ ను వీడుతున్నారని,యూనియన్ కోసం ఇంతకాలం నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలు సిఐటియుకు మద్దతు తెలిపి, సిఐటియు గెలుపులో భాగస్వామం కావాలని పిలుపునిచ్చారు. ఏరియాలో సిఐటియు గెలుపు తథ్యమైందని కార్మికులు విజయోత్సవాలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ మెడి.రాజమల్లు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మహమ్మద్ ఆరిఫ్, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి.రాజేందర్, నాయకులు రామగిరి.రామస్వామి, వడ్లకొండ.ఐలయ్య, సదానందం, యూసుఫ్ ఖాన్, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన న్ను ప్రజలు ఎన్నుకునే విధానం కల్పించాలి'

**బెల్లంపల్లి,డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

మునిసిపల్ చైర్మన్ ను ప్రత్యక్షంగా ప్రజల ఓటు ద్వారా ఎన్నుకునే విధంగా మార్పు చేయాలని రేవంత్ రెడ్డి సైన్యం ప్రచార కార్యదర్శి పులిపాక శ్రీనివాస్ కోరుతూ బెల్లంపల్లి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ భుజంగంకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని పలు వార్డులలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా సమస్యలు నెలకొని ఉన్నాయని అన్నారు. అభివృద్ధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ప్రజలు మున్సిపల్ చైర్ ర్మన్ ను ఓట్ల ద్వారా ఎన్నుకునే విధానం మొదటి నుండి ఉన్నదని. ప్రజలచే ఎన్నుకునే విధానాన్ని కొనసాగించాలని వారు కోరారు.

# ఎంపానెల్మెంట్ ఆఫ్ అవుట్ సోర్సింగ్ కొరకు టెండరు ప్రక్రియ

## జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్





**మంచిర్యాల ప్రతినిధి , డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్:**

ఎంపానెల్మెంట్ ఆఫ్ అవుట్ సోర్సింగ్ టెండరు ప్రక్రియలో భాగంగా టెండర్లు తెరువడం జరిగిందని జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి టెండరు ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ టెండరు ప్రక్రియలో భాగంగా 52 టెండరు షెడ్యూల్స్ సేల్ చేయగా 52 బిడ్ చేయడం జరిగిందని, 2 టెండర్లు ఈ.ఎం.డి. చెల్లించని కారణంగా రద్దు చేయడం జరిగిందని, మిగతా షెడ్యూల్స్ అన్ని సక్రమంగా పరిశీలించి ఎంపానెల్లో ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందులో జిల్లా ఉపాధి కల్పన అధికారి, జిల్లా కోశాధికారి, జిల్లా కార్మికశాఖ అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి కౌశిక్ వెంకటరమణ, జిల్లా కోశాధికారి జె. రాజేశ్వర్, జిల్లా కార్మికశాఖ అధికారి వినీత, సంబంధిత అధికారులు, వివిధ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయులో కాసిపేట 2 గని కార్మికుల చేరికలు

**మందమర్రి టౌన్, 21 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

కాసిపేట 2 గనిలో బుధవారం రాత్రి షిఫ్ట్ లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియులో చేరిక పర్వం కొనసాగింది. ఈ మేరకు పిట్ సెక్రటరీ బుద్దే.సురేష్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ నాగరాజు గోపాల్ ఆధ్వర్యంలో పలువురు యూనియన్ గెలుపును ఆకాంక్షిస్తూ, నీతిగా నిజాయితీగా సొంతింటి పథకంపై చేసే పోరాటాలలో భాగస్వామ్యం కావాలని దనిషెట్టి.సురేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా నాగరాజు ప్రశాంత్ అనీల్, రాజ్ కుమార్, మహేష్, విద్యాసాగర్, కుమార్, రవీందర్ లు భాగస్వామ్యం అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంఘాలతో కంపెనీకి కార్మికులకు నష్టమే జరుగుతుంది తప్ప న్యాయం జరగదని, గుర్తింపు సంఘాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యతగల ప్రాతినిధ్య సంఘంగా గెలిచినప్పటికి ఏఐటీయూసీ ఏనాడు ప్రశ్నించకపోగా వారితోపాటు కుమ్మక్కై క్వార్టర్ ల కేటాయింపు, మరమ్మతులు, డిప్యూటేషన్ ప్రమోషన్ వంటి వాటిలో కార్మికులను ఇబ్బంది పెట్టిన సంగతి గుర్తుంచుకొని ఉదయించే సూర్యుడు సిఐటియులకు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## గద్దెరాగడి అమ్మా గార్డెన్‌లో వాహనాలను అడ్డుకొని మహిళల ఆందోళన

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల సమీపంలోని మందమర్రి మండలం గద్దెరాగడి అమ్మా గార్డెన్ పేరుకే విలాసమైన, విశాలమైన ప్రాంతంగా పేరుపొందిన కాలనీలోని ఇళ్లలో దుమ్మెత్తి పోస్తున్నారని స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న మట్టి రోడ్డులో భారీ వాహనాల రాకపోకలతో విపరీతమైన దుమ్ము, దూలితో అనారోగ్య పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆందోళన చేపట్టి వాహనాలను అడ్డుకొని తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. అమ్మా గార్డెన్ రోడ్డు నెంబర్ 28 రోడ్డులో చిన్న రోడ్డులో సైతం లారీలు, గ్రీన్ ఉడ్ స్కూళ్లకు సంబందించిన పెద్ద వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుండడంతో మట్టి రోడ్డు కావడంతో స్థానిక ఇళ్లలో మొత్తం దుమ్ము, దూళి పడుతూ ఇండ్లు మొత్తం దుమ్ముతో నిండుకొని అనారోగ్య పాలవుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రోడ్డు వేయాలని లేదా వాహనాలను నిలిపివేయాలని లేదంటే ఆందోళన ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.



## మహిళల అభివృద్ధి కొరకు మహిళా సాధికారత హబ్ మహిళా సాధికారత హబ్ - జిల్లా కో-ఆర్డినేటర్ సౌజన్య



**మంచిర్యాల,డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్:**

బాలికల, మహిళల సంరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కొరకు మహిళా సాధికారత హబ్ కృషి చేస్తుందని మహిళా సాధికారత హబ్ జిల్లా కో-ఆర్డినేటర్ సౌజన్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం - జూనియర్ కళాశాల (బాలికలు)లో హబ్ జెండర్ స్పెషలిస్టులు విజయతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత హబ్ జిల్లా కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమశాఖ అధికారి ఆదేశాల మేరకు మహిళా సాధికారత హబ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో బాలికలు, మహిళల సంరక్షణ కొరకు చేపట్టిన కార్యక్రమాలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. భేటీ బచావో - భేటి పడావో, లింగ వివక్షత, లింగ సమానత్వం, బాలిక విద్య, బాల్యవివాహాల నిరోధక చట్టం, గుడ్ టచ్-బాడ్ టచ్, సైబర్ క్రైమ్, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100, సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ 14567 తదితర అంశాలపై వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వాంకిడిలో ఘనంగా జగ్నాడే మహారాజ్ వర్ధంతి వేడుకలు.

**వాంకిడి ,డిసెంబర్21, సూర్య మేజర్ న్యూస్:**

సద్గురువు సంత్ శ్రీ సంతఆజఈ జగ్నాడే మహారాజ్ వర్ధంతి వేడుకలను గురువారం వాంకిడి మండల కేంద్రంలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సద్గురువు సంత్ శ్రీ సంతాజీ జగ్నాడే మహారాజ్ చిత్రపటానికి గాండ్ల తెలికుల నాయకులు పూలే మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండే తుకారాం. గౌరవం అధ్యక్షుడు బండే నాందేవ్ పటేల్. మండలాధ్యడు బండే బాలేష్.గ్రామ కమిటీ అధ్యక్షుడు బండే శంకర్.సభ్యులు సురేష్. తుకారాం.పత్రు తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**నస్పూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌పై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ సూచన మేరకు గురువారం నస్పూర్ సీసీసీ కార్నర్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా మండల కన్వీనర్ సత్రం రమేష్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పైచాచికత్వంగా వ్యవహరిస్తూ వీడియా తీస్తూ భారత దేశ ప్రజలను, రాష్ట్ర పతులను అవమానపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల సాధనందం, పబ్బతి నేని కమలాకర్ రావు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కొండ వెంకటేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రానవేణి శ్రీను, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొంతమ మహేందర్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి రాగిడి రవి, మండల నాయకులు బద్రి శ్రీకాంత్, మెరుగు శ్రీను, తిరుపతి, వెంకటేశం, మహేష్,యువమోర్చ నాయకులు మంద శ్రవణ్, రామగిరి రాకేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నల్లబ్యాడ్జి లతో నిరసన

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధంకర్ శారీరక ఇబ్బందులను ఎగతాళి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల చర్యలు సిగ్గుచేటని బిజెపి పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. గురువారం రామకృష్ణపూర్ సూపర్ బజార్ ఏరియాలో బిజెపి నాయకులు నల్ల బ్యాడ్జి లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నేషనల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఆర్మూల పోశం మాట్లాడుతూ ఈ వ్యవహారాన్ని అడ్డుకోవాల్సిన రాహుల్ గాంధీ వీడియో తీస్తూ ఆనందిస్తున్న జోకర్‌ల వ్యవహరించారు. వీళ్ళు మనుషులేనా సంస్కారం...ఏ మాత్రం లేని ఇలాంటి వాలు వార్డు మెంబరు కాదు కదా, దేశ పౌరులు గా ఉండటానికి కూడా అనర్హులు, గత 9 న్నర సంవత్సరాలు గా పార్లమెంటులో నానా రభసలు చేస్తూ మోడీ ప్రభుత్వం ప్రజల కోసం సమున్నత నిర్ణయాలు తీసుకోవడం లో అలజడు లతో తీవ్ర అడ్డంకులు సృష్టిస్తున్నారు. వేల కోట్ల పరాయి దనం తో నకిలీ ఉద్యమాలు సృష్టిస్తు దేశ ద్రోహ శక్తుల తో మమేకమై హింసోన్మాద చర్యలకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. ఇలాంటి ప్రతిపక్షం దేశ విచ్ఛిన్నకరం. మోడీ నాయకత్వంలోని బిజెపి దేశ భక్త ప్రభుత్వానికి ప్రతిపక్షమే అవసరం లేదు. ఈ 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోడీ కి మొత్తం ఓట్లు వేసి సంపూర్ణ మద్దతు తెలిపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటి సెల్ సోషల్ మీడియా ఇన్ఛార్జి వేముల అశోక్, సీనియర్ నాయకులు ఠాగూర్ దన్ సింగ్, దండు రాజేందర్, రాంటేంకి ఉషన్న, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి బంగారి ప్రసాద్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సాయి, సీనియర్ నాయకులు వైద్య శ్రీనివాస్, ఉరుసు నరసన్న పాల్గొన్నారు.

## కొండాపూర్ గ్రామంలో పర్యటించిన కలెక్టర్

**నిర్మల్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్ రూరల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో సేంద్రీయ ఎరువుతో సాగు చేస్తున్న కూరగాయల పంటలను పరిశీలించారు. సేంద్రియ, పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు ఇంటి ఆవరణలో, ఖాళీస్థలంలో కూడా ఏర్పాటు చేసుకుంటే పోషక భద్రతను కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం గొర్రెల, చేపలపెంపకం పరిశీలించారు.

## అందరికీ ఉచిత విద్యా,ఉపాధి కల్పనకై జనవరి 12న ఛలో పార్లమెంట్

### - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్

**కాగజ్‌నగర్ టౌన్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:** జనవరి 12న దేశంలో అందరికీ ఉచిత విద్య, ఉపాధి కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మరియు ఇతర 16 విద్యార్థి సంఘాలు చలో పార్లమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. భీమేష్ తెలిపారు. గురువారం కాగజ్ నగర్ బిసి హాస్టల్ దగ్గర చలో ఢిల్లీ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. భీమేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకు నేందుకు, అందరికీ ఉచిత విద్య, ఉపాధి కల్పించాలని జనవరి 12వ తేదీన చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 3 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని, ఈ బడ్జెట్ సమావేశాల్లో



విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రభుత్వ విద్యా సంస్థలకు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు.లి దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందనీ, సంవత్సరానికి 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానన్న కేంద్ర ప్రభుత్వ హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, జరిమానాలు విధిస్తున్నారనీ, ప్రశ్నించే గొంతుకులను నిర్బంధించే చర్యలు ప్రజాస్వామ్యంలో ఉండరాదన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో నిరసన తెలిపితే 20వేల రూపాయల జరిమానా విధిస్తామని వైస్ ఛాన్సలర్ సర్కులర్ జారీ చేయడం అప్రజాస్వామికమన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ఎన్టిఏ ద్వారా అన్ని రకాల జాతీయస్థాయి పోటీ పరీక్షలను కేంద్రమే నిర్వహించాలని చూస్తుందన్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలన్నీ ఎన్టిఏ నిర్వహించడం ద్వారా అధికార కేంద్రీకృతమై తమిళనాడులో జాతీయస్థాయి మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్ లో అవకతవకలు జరిగిన మాదిరిగా ఇతర పోటీ పరీక్షల్లో జరిగే అవకాశం ఉందన్నారు. ఎన్టిఏ అనే ఒకే గొడుగు కింద జాతీయస్థాయి పోటీ పరీక్షలు అన్నీ నిర్వహించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బిసి విద్యార్థులకు ఇచ్చే జాతీయస్థాయి ఫెలోషిప్ లు కోత విధిస్తున్నారని, ఈ కారణం చేతనే జాతీయ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. అందరికీ ఉచిత విద్య,అందరికీ ఉపాధి కల్పించాలని చేపట్టబోయే చలో పార్లమెంట్ కార్యక్రమానికి ప్రజాస్వామిక వాదులు అందరూ మద్దతు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.సాయి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఏస్. నితీష్, మండల నాయకులు పి.నవీన్, సాయి, మహేష్, అంజన్న, కార్తీక్, నవీన్ కుమార్, ఆంజనేయులు, సాయి కుమార్ పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ సాధించిన హక్కులే సింగరేణిలో అమలు

### -యధాతథంగా 27న ఎన్నికలు -ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వీరభద్రయ్య

**మందమర్రి టౌన్, 21 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్:**



సింగరేణిలో అమలవుతున్న హక్కులన్నీ ఏఐటీయూసీ పోరాటాలతో ఎందరో మహానుభావులు సాధించినవేనని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వీరభద్రయ్య అన్నారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మందమర్రి ఏరియా కేకే5 గనిపై జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వీరభద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంఘాలను గెలిపిస్తే సింగరేణి మనుగడ ప్రశర్ధకమే అవుతుందని అన్నారు. ఇన్ని సంవత్సరాల నుండి ఏనాడు కార్మికుల పక్షాన నిలబడి పోరాడని ఐఎన్టియుసి నాయకత్వం ఎక్కడుందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం సింగరేణిలో మా ప్రభుత్వ అనుబంధ ఐఎన్టీయూసీ సంఘాన్ని గెలిపించమని కార్మికులను అడగడం ఎంతవరకు సబబు అని మండిపడ్డారు. గురువారం కార్మికులకు అనుగుణంగా హైకోర్టు తీర్పు ఈనెల 27 న ఎన్నికలు యధాతథంగా నిర్వహించేందుకు అనుమతి వెలువడటంతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల సమక్షంలో పటాకులు కాల్చి, కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. రానున్న సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ చుక్క గుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రాంచ్ సెక్రటరీ సలెంద్ర సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ దేవసాని సాంబయ్య, కాసం సమ్మయ్య, గాండ్ల సంపత్, ప్రేమ్ లాల్, గోవిందుల సంపత్, మేకల సంతు, పంగ చంద్రశేఖర్, సిద్దు సంపత్, ఎస్ కొండయ్య, గుమ్మడి సంపత్, నరేందర్, రాములు, బుర్ర రాజయ్య, జి సత్తయ్య, గోవిందుల రమేష్, భగవాన్ రెడ్డి, కొండిల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఈనెల 30న బెల్లంపల్లి కోర్టులో జాతీయ లోక్ అదాలత్

**బెల్లంపల్లి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఈ నెల 30న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వన్ టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సామరస్యంగా కేసులను పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ మంచి కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు. రాజీ మార్గమే రాజమార్గం అనే దృక్పథంతో ఏర్పాటు చేయనున్న కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉన్నవారు కూడా జైలుకు వెళ్లకుండా ఫైన్ కట్టి కేసు మాఫీ చేసుకొనుటకు కూడా లోక్ అదాలత్ ద్వారా ఒక సదవకాశం కలదు కావున మన బెల్లంపల్లి వన్ టౌన్ పరిధిలోని కక్ష దారులు ఈనెల 30 లోపు పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించి ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఎస్‌హెచ్ఓ బన్సీలాల్ తెలియజేశారు.

## క్రాస్ కంట్రీ పోటీలకు సీసీసీ విద్యార్థుల ఎంపిక

**నస్పూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**




తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23న కామారెడ్డిలో జరగబోవు క్రాస్ కంట్రీ పోటీలకు మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ సీసీసీకి చెందిన కుమార్ గన్నర్స్ అకాడమీ విద్యార్థులు అండర్ 20 విభాగంలో జి.శివ 8 కిలోమీటర్లు, మెన్ విభాగంలో ఎన్.నవీన్, ఎం.రంజిత్ 10 కిలోమీటర్లు, ఉమెన్ విభాగంలో పి.సౌమ్య 10 కిలోమీటర్లు నందు ఎంపిక అయ్యారని కుమార్ గన్నర్స్ అకాడమీ ఫౌండర్, ఇన్స్ట్రక్టర్ కుక్క కుమార్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ట్రైనర్స్ వాసాల రమేష్, కొట్టే దేవేందర్ అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి పథకాలు సాధించి కుమార్ గన్నర్స్ అకాడమీకి మంచి పేరు తీసుకురావాలన్నారు.

## ఆర్టీసీ డిపోలో ఆరోగ్యకేంద్రం ఏర్పాటు

**నిర్మల్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపోలో ఆర్ఎం సోలోమోన్, డిపో మేనేజర్ ప్రతిమారెడ్డితో కలిసి ఉద్యోగుల కొరకు హెల్త్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కండక్టర్, డ్రైవర్లు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. కావున వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, నవీన్ కుమార్ ఉన్నారు.

## పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ను యాజమాన్యంతో చెల్లింపచేస్తాం

**శ్రీరాంపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్కే న్యూ టెక్ గనిలో నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య,శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా హాజరై సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపిస్తే కార్మికులు చెల్లిస్తున్నటువంటి పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ను కోల్ ఇండియాలో కార్మికులకు చెల్లించే విధంగా యాజమాన్యం ద్వారా చెల్లింప చేస్తామన్నారు, ప్రతి కార్మికుడికి 250 గజాలతో పాటు వడ్డీ లేని 20 లక్షల రూపాయల రుణాన్ని ఇప్పిస్తామన్నారు గత గుర్తింపు సంఘం నిర్లక్ష్యం వల్ల సింగరేణిలో పెరిగిపోయిన కాంట్రాక్టీకరణను అడ్డుకుంటామని,నూతన అండర్ గ్రౌండ్ గనులను తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, సింగరేణి స్కూల్స్ లో కార్మిక పిల్లలకు సీబీఎస్ఈ సిలబస్ ద్వారా నాణ్యమైన విద్యను అందించుటకు కృషి చేస్తామన్నారు. గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన టీబీజీకేఎస్ చేతకానితనం వల్ల సింగరేణి లో కాంట్రాక్టీకరణ పెరిగి సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. గతంలో



ఏఐటియుసి గుర్తింపు సంఘం గా ఓడిపోయిన ప్రతిక్షణం కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పైన పోరాటాలు నిర్వహించిందన్నారు, కొన్ని సర్కారు సంఘాలు ఈ 11 సంవత్సరాల లో ఏ ఒక్కరోజు కూడా కార్మికుల సమస్యలపై స్పందించని నాయకులు రాష్ట్ర ప్రభుత్వంలో మార్పు రావడం వల్ల మళ్లీ కార్మికులను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తుందన్నారు, గత గుర్తింపు సంఘం లో పనిచేసిన నాయకులు ఈరోజు కండువాలు మార్చుకొని మళ్లీ కార్మికులను మోసం చేయడానికి వస్తున్నారన్నారు కాబట్టి విజ్ఞులైనటువంటి కార్మిక వర్గం ప్రతిక్షణం కార్మిక సమస్యల పైన స్పందించి వాటి పరిష్కారానికి పోరాటాలు నిర్వహించే ఏఐటియుసిని ఆదరించడం ద్వారా కార్మికుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని కాబట్టి ఈ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని ఆదరించాలన్నారు, అనంతరం ఆర్కే న్యూ టెక్ గని కార్మికులలో కొంతమంది ఏఐటీయూసీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్ ,బ్రాంచ్ ఆఫీస్ బేరర్స్ సంపత్ , ఫిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్ ,గజ్జి రమేష్, అఫ్రోజ్ ఖాన్,సందీప్ ,అజయ్ ,కొట్టె శంకరయ్య, సదానందం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ ఫిలిం బోర్డు మెంబర్ గా బీజేపీ సీనియర్ నాయకుడు ఆరుముళ్ళ పాశం

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



సెంట్రల్ ఫిలిం బోర్డు మెంబర్ గా రామకృష్ణాపూర్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు ఆరుముళ్ళ పోషం నియమించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పోశం ఇంతకుముందు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షునిగా మూడుసార్లు పనిచేశారు, అదే విధంగా చెన్నూరు ఎమ్మెల్యేగా కూడా పోటీ చేశారు, టెలిగ్రామ్ బోర్డు మెంబర్గా రైల్వే బోర్డ్ మెంబర్ గా పనిచేశారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఆసిఫాబాద్ జిల్లా ఇన్చార్జిగా పనిచేశారు, ఇప్పుడు నాయకత్వం పోచం సేవలను గుర్తించి జాతీయ ఫిలిం బోర్డ్ మెంబర్ గా ఇవ్వడం జరిగింది, జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు అందరికీ ఆరుముళ్ళ పోశం తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపరాష్ట్రపతిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

**మందమర్రి టౌన్, 21 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్:**
ఉపరాష్ట్రపతిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించు కోవాలని మందమర్రి పట్టణ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు,



కార్యకర్తలు నిరసన వ్యక్తం చేసి మండల తహశీల్దార్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ఉపరాష్ట్రపతికి రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని పట్టణ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మార్త కుమారస్వామి, నాయకులు రాంటెంకి దుర్గరాజు, మేకల రమేష్, శనిగారపు సతీష్, దాసరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్బీ రోడ్లకు నిధులు కేటాయించండి

**ముధోల్, డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్:**



నియోజకర్గంలోని ఆర్ అండ్ బీ రోడ్లకు నిధులు కేటాయించాలని, అలాగే పెండింగ్లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని శాఖా సీఈ మోహన్ నాయక్ ని ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పాటిల్ కోరారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ముధోల్ నియోజక వర్గానికి సంబంధించిన పలు రోడ్ల ప్రతిపాదనలను అందించారు. అలాగే పెండిగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఈ అధికారులతో సర్వే నిర్వహించి నిధులు మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు సావ్లి రమేష్, సోలంకి భీమ్ రావ్, పండిత్ రావ్, రజాక్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డిఐఓ రవీంద్ర కుమార్

**నేరడిగొండ డిసెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా మాధ్యమిక అధికారి రవీంద్ర కుమార్, సందర్శించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విద్యార్థుల,హాజరు శాతం తోపాటు అధ్యాపకుల, బోధన తీరుని పరిశీలించారు. వచ్చే వార్షిక పరీక్షల్లో ఏ విధంగా ఉత్తమ ఫలితాలు సాధించాలో,విద్యార్థుల,తోపాటు అధ్యాపకులకు, పలు సూచనలు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, విద్యార్థులు కష్టపడి చదివి వచ్చే పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపల్ షబాన తరన్నుమ్, అధ్యాపకులు ఉన్నారు.



## కోల్ ఇండియా ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయుటకు కృషి

### -ఏబీకేఎంఎస్ కార్యదర్శి పులి రాజారెడ్డి

**శ్రీరాంపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**




కోల్ ఇండియా ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయుటకు కృషి చేస్తామని ఏబీకేఎంఎస్ కార్యదర్శి పులి రాజారెడ్డి అన్నారు. గురువారం ఆర్కే 5బి గనిలో ఏరియా కార్యదర్శి నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో , ఆర్కే 8 డిస్పెన్సరీ లో నిర్వహించిన అలాయ్ బలాయ్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు చావ్వా మహేష్ తో కలిసి వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కార్మికులు అమూల్యమైన ఓటును కాగడా గుర్తుపై ఓటు వేసి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ను ఆశీర్వదించాలని కార్మికులకు విజ్ఞప్తి చేసారు. బొగ్గు గని కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, ప్రమోషన్ పాలసీలు, అలవెన్సులపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంట్ కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇస్తున్నామని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం మెరుగైన విద్య కార్పొరేట్ వైద్యం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కోల్ ఇండియా బొగ్గు గని కార్మికులకు మార్గదర్శిని డిక్షనరీ ప్రతి ఒప్పందం కూడా అమలు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు.అలాగే జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ పేరును మార్చి తగిన విధంగా పేరును కోలిండియా వ్యాప్తంగా చర్చించి నిర్ణయిస్తామని అన్నారు. ఆరు నెలల ముందే వెజ్ బోర్ట్ కమిటీని ఏర్పాటు చేసిన ఘనత బి ఎం ఎస్ కోల్ సెక్టార్ ఇన్చార్జ్ లక్ష్మారెడ్డి దని పేర్కొన్నారు.సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం కొరకు సింగరేణి వ్యాప్తంగా మాగ్నెటిక్ రిసోనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) కొత్తగూడెం, భూపాలపల్లి, రామగుండం,బెల్లంపల్లి ఏరియాలో ఏర్పాటు చేసి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదాసు రవీందర్,జీడి ప్రభాకర్, పాగిడి శ్రీకాంత్, రాగం రాజేందర్, బొంపల్లి రమేష్, మద్దిల శ్రీనివాస్, మేడ వంశీకృష్ణ, ప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రం లేక ప్రజల అవస్థలు

**ముధోల్, డిసెంబర్ 21(సూర్య మేజర్ న్యూస్ ):** మండల కేంద్రమైన ముధోల్లో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. గతంలో స్థానిక తహసీల్ కార్యాలయంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేశారు. అయితే ఆధార్ సెంటర్ ఎత్తివేయడంతో ప్రజలు ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవడానికి బైంసా పట్టణానికి వెళ్లవలసి వస్తుంది. చిన్నారులు, వృద్ధులు స్థానికంగా ఆధార్ కేంద్రం లేక ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఆధార్ కార్డులో చిరునామా మార్పిడి తో పాటు మారుపేరు, పేరు, ఫోన్ నెంబర్, పుట్టిన తేదీ లో దొర్లిన తప్పులు నరిదద్దుకోవడానికి ఆధార్ కేంద్రానికి వెళు న్నారు. అక్కడి ఆధార్ కేంద్రాల్లో వందల సంఖ్యలో ప్రజలు క్యూలో ఉండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతు న్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్లో




ఆధార్ కేంద్రం లేక ప్రజల ఇబ్బందులు వర్ణాతితం. ఎన్నికల ముందు ఆధార్ కేంద్రం ముధోలో మళ్లీ పునరుద్ధరించాలని స్థానికులు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. ఆయిన ఆధార్ కేంద్రం ఏర్పాటు కాలేదు. కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డులోని తప్పులను సరిదిద్దుకోవడానికి ఉచితంగా అవకాశం ఇవ్వడంతో ప్రజలు ఇతర ప్రాంతాలకు కు వెళ్తున్నారు. ముధోల్ తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఆధార్ కార్డుల కొరకు నాన్న అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ముధోల్లో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాలో పాల సేకరణ పెంచాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



పాల సేకరణ సామర్థ్యానికి అనుగుణంగా పాల సేకరణ కేంద్రం ఏర్పాటు చేసి జిల్లాలో పాల సేకరణ పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం సోఫినగర్ లోని విజయ డైరీ ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పాల సేకరణ పరిశ్రమ వివరాలను ఉప సంచాలకులు మధుసూధన్ రావు ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా లోని నిర్మల్ ,కడం, దేగాం యూనిట్ల ద్వారా రోజు 6500 లీటర్ల పాల సేకరణ జరుగుతుందని, రాష్ట్రం లోనే మొదటి సారిగా గిరిజన సభ్యులతో లవణ మిశ్రమం తయారీ, పాల ప్యాకింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో విజయ పాలు, పాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయాలని అన్నారు. గిరి విజయమిన్ లవణ మిశ్రమం విక్రయాలు పెంచాలని, పాడి రైతులకు దాణా, లవణ మిశ్రమం, గడ్డి విత్తనాలు సకాలం లో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాల తయారీ కేంద్రం లోని వివిధ యంత్రాలు వాటి పని తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దస్రు నాయక్, రమణా రెడ్డి ,సాయన్న, సంతోష్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్క్యులేటరి ఆక్వా కల్చర్ సిస్టమ్‌ను పరిశీలించిన జిల్లా పాలనాధికారి

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:** గురువారం జిల్లాలోని కొండాపూర్ సమీపం లో సేంద్రియ విధానం లో ఐదు అంచెల వ్యవసాయ విధానాన్ని, కొరమీను చేపల పెంపకం , నాటు కోళ్ల పెంపకాన్ని జిల్లా పాలనాదికారి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్క్యులెటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ వ్యవసాయ రైతుల కోసం రూపొందించబడిదని , 15



వేల లీటర్ల సామర్థ్యం గల వృత్తాకార టాంక్ లో , ఆక్సిజన్ సరఫరా కొరకు రింగ్ బ్లోవర్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, చేప పిల్లలు పెరిగే వరకు వాటికి ఫీడ్ సైకిల్స్, నీటి నాణ్యత నిర్వహణ తో వాటిని రక్షించుకోవాలని, ఈ టాంక్ లో 4 నెలలు చేప పిల్లల ను పెంచుకున్న తర్వాత ఫాండ్ లోకి చేర్చడం జరుగుతుందని అన్నారు.ఒకే సంవత్సరం లో మూడు పంటల దిగుబడులు చేసే అవకాశం ఈ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ ద్వారా లభిస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న వనరులను వినియోగించుకోవడం వల్ల రైతు అనేక ప్రయోజనాలను పొందవచ్చని అన్నారు. ఈ పద్ధతిలో చేపల పెంపకం భూగర్భ జలాల ఆధారిత సాగు కనుక భూ గర్భ జలాలను చేపల పెంపకానికి వాడిన తర్వాత నైట్రోజన్, అమ్మోనియా శాతం కలిగిన నీరు సేంద్రియ ఎరువులతో సమానమని, ఈ నీటిని కూరగాయల పెంపకం, వరి సాగు ఇతర పంటలకు ఉపయోగించడం వలన యూరియా తక్కువ మోతాదు లో వినియోగించ వచ్చని అన్నారు. ఎకరం లో పండిస్తున్న పంటలో తీగ జాతి, దుంప జాతి, ఆకుకూరలు, ఔషధ గుణాల వట్టివేర్లు, పేసల్లు తదితర పంటలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆకు కూరలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ విజయలక్ష్మి, అదనపు డిఆర్‌డిఓ గోవింద్, ఎంపిడిఓ, ఏపిఎంలు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో

**ముధోల్,21 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ మండలం తరోడ గ్రామంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో గురువారం మండల ఎంపీడీవో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గల కిచెన్ గార్డెన్ ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు.బాలింతలకు,గర్భిణులకు,చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందేవిధంగా చూడాలని అంగన్వాడీ సిబ్బందికి సూచనలు చేశారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి హామీని నిలబెట్టుకున్న వివేక్

**మందమర్రి టౌన్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికల ముందర ఇచ్చిన హామీని అనతి కాలంలో నెరవేర్చినందుకు గాను పట్టణ నిరుద్యోగులు, కాంగ్రెస్స్ నాయకులు కార్యకర్తలు చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి చిత్ర పటానికి పాలాబిషేకం చేశారు. ఎన్నికల ముందుర స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి స్థానిక నిరుద్యోగుల సమస్యను వివరించగా స్పందించిన ముఖ్యమంత్రి సింగరేణి అధికారులతో చర్చించి, సింగరేణిలో స్థానికులకు 80 శాతం ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలనే జీవోను జారీ చేసేందుకు కృషి చేసిన వివేక్ వెంకటస్వామి ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సుతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకోవడం జరిగిందని, వివేక్ కుటుంబం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన కార్మికుల పక్షాన పోరాటం చేసే గొప్ప నాయకులనీ అన్నారు. వివేక్ కు చెందిన విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పాఠశాల పిల్లలకు బెంచీలు, పలు వాడలలో బోర్లు వేయడం, నీటి ఎద్దడి కాలనీలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రతి వార్డులో తిరిగి ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకుని మందమర్రి పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో ముందు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, బూడిద శంకర్, మంద తిరుమల్ రెడ్డి, ఎండి ఆఫీస్, బుర్ర ఆంజనేయులు గౌడ్, ఎండి సుకూర్, నర్సోజి, ఎర్ర రాజు, పోచంపల్లి లక్ష్మి, నుగునూరి రాధ, పద్మ, కళ, మంకు రమేష్, రాయబారపు కిరణ్, గుడ్ల శ్రీను, ఎండి పాషా, రాజ్ కుమార్, సరిత, పద్మ, స్రవంతి, స్వరూప, చేగొండ శంకరయ్య, సదానందం, ఆలం శంకర్, రమేష్, గాజుల ప్రతాప్, రంజిత్, బీరయ్య, మాయ తిరుపతి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఫలించిన వివేక్ వెంకటస్వామి కృషి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీ ప్రకారం సింగరేణిలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని పట్టుపట్టి విజయం సాధించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్ర పఠలకు పాలాభిషేకం చేసినా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్నికలు అయిపోయిన 15 రోజుల్లోనే మన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని కోరడం జరిగింది. దానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి వివేక్ వెంకటస్వామి ఇచ్చిన హామీ లను నెరవేర్చడం జరిగింది, ఈ సందర్భంగా గురువారం రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారి చిత్ర పఠలకు పాలభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, ఐఎన్టియుసి నాయకులు తేజవత్ రాంబాబు , మహంకాళి శ్రీనివాస్, వొడ్నాల శ్రీనివాస్, గోపతి బానేష్, పలిగిరి కనకరాజు, వుల్లురి కళ్యాణ్, రామకృష్ణా, రాం సాయి, పందిన కృష్ణా, మారపల్లి రాజయ్య,సంగ రవి,కొట్టే రాజయ్య, బత్తిని రవి, పందిన రమేష్, ఉప్పల సురేష్, సల్లురి రాజు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.